క్లుప్తంగా

బీసీ మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి

రాజమహేంద్రవరం సిటీ: చట్టసభల్లో మహిళలకు కేటాయించిన 33 శాతంలో బీసీ మహిళలకు 50 శాతం సబ్ కోటా కేటాయించాలని జాతీయ బీసీ సంఘం మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అనసూరి పద్మలత డిమాండ్ చేశారు. ఢిల్లీలో మంగళవారం ప్రారంభమైన రెండు రోజుల ఆలిండియా బీసీ మహిళా సెమినార్‌లో ఆమె మాట్లాడారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ మహిళా సబ్ కోటా బిల్లు ప్రవేశపెట్టాలని కోరారు. దీనికి రాజ్యాంగబద్ధంగా రక్షణ కల్పించాలని కోరారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

సునీతా విలియమ్స్‌కు ఆహ్వానం పలుకుతూ ర్యాలీ


నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆదిత్య ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్‌క్రాస్ వలంటీర్లు

కంబాలచెరువు: రాజమహేంద్రవరం ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూత్ రెడ్ క్రాస్ వలంటీర్లు 120 మంది అంతరిక్ష వ్యోమగామి సునీత విలియమ్స్ రాకకు స్వాగతం పలుకుతూ ఆమె విజయానికి అభినందనలు చెబుతూ మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌కేఎన్ రెహమాన్ ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల వలంటీర్లు సునీత విలియమ్స్‌కు స్వాగతం అంటూ నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఉత్సాహంగా ఈ ర్యాలీ సాగింది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు, డాక్టర్ బీహెచ్‌వీ రమాదేవి, కె.మహేశ్వరి, పోలుకొండ సాయితోపాటు లెక్చరర్ శిరీష, మహిళా రక్షక టీం ఇన్‌చార్జ్ ఎం.మాతం పాల్గొన్నారు. డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి వలంటీర్లను అభినందించారు.

రసాయన శాస్త్ర విద్యార్థులు పొలంబాట



కొంతమూరు వ్యవసాయ క్షేత్రంలో ఆర్ట్స్ కళాశాల రసాయనశాస్త్ర విద్యార్థులు

రాజమహేంద్రవరం రూరల్/మధురపూడి: రాజమండ్రిలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రసాయనశాస్త్ర విభాగం విద్యార్థులు కొంతమూరు, గాడాలలోని వ్యవసాయ క్షేత్రాల్లో మంగళవారం 'ల్యాబ్ టు ల్యాండ్' కార్యక్రమం నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు సింథటిక్ రసాయనాలు, పురుగు మందుల హానికరమైన ప్రభావాలపై రైతులకు అవగాహన కల్పించారు. సహజ వ్యవసాయ పద్ధతులను పాటించాలని కోరారు. కెమిస్ట్రీ విభాగాధిపతి టి.శ్రీనివాసరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.మురళీకృష్ణ, డాక్టర్ ఎం.త్రినాథ్, డాక్టర్ వి.సత్యనారాయణ, యు.సాయికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

విస్తృత తనిఖీలు


వేమగిరి వద్ద హైవేపై వాహన తనిఖీలు చేస్తున్న ఎస్సై నాగదుర్గాప్రసాద్, సిబ్బంది

కడియం: వేమగిరి వద్ద జాతీయ రహదారిపై కడియం పోలీసులు మంగళవారం విస్తృత తనిఖీలు చేపట్టారు. రాజమహేంద్రవరం సిటీ పరిధిలో చైన్ స్నాచింగ్ జరగడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాయంత్రం నాలుగు గంటల నుంచి రహదారిపై వెళుతున్న వాహనాలను తనిఖీలు చేపట్టారు. నంబరు ప్లేట్లు లేని వాహనాలు, హెల్మెట్ ధరించకుండా వెళుతున్న వాహనదారులను ఆపి, విచారించారు. వారి వివరాలను నమోదు చేసుకున్నారు. ఎస్సై బి.నాగదుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది హైవేపై తాత్కాలిక బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అర్బన్ పరిధిలో ఖాళీగా ఉన్న 10 అంగన్‌వాడీ సహాయకుల పోస్టుల భర్తీకోసం అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు సీడీపీఓ నరసమ్మ మంగళవారం తెలిపారు. ఈ నెల 20 నుంచి 29వ తేదీలోగా అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నగరంలో మదన్‌సింగ్ పేట, సిద్ధార్థ నగర్, సుబ్బారావు నగర్, లింగంపేట, సంజీవయ్య నగర్, రాజేంద్రనగర్, సారంగధర నగర్, వీఎల్‌పురం, సిమెంట్రీపేట, ఆల్కాట్ గార్డెన్ ప్రాంతాలకు చెందిన స్థానిక మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు.దరఖాస్తులను కార్యాలయం పనిదినాల్లో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ రాజమహేంద్రవరం (అర్బన్) కార్యాలయంలో 29వ తేదీ సాయంత్రంలోగా అందజేయాలన్నారు.

రహదారుల నిర్మాణంలో జాప్యం

- వంద అడుగుల రోడ్డుకు కనెక్టివిటీ రహదారుల నిర్మాణం ఎప్పుడో?
- పూర్తిస్థాయిలో వెలగని వీధి దీపాలు
- వాహన చోదకులకు తప్పని ఇక్కట్లు


గోతులమయంగా ఎస్వీ జనరల్ మార్కెట్ రోడ్డు

రాజమహేంద్రవరం రూరల్: గత ప్రభుత్వంలో రాజమహేంద్రవరం పరిసర గ్రామ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన హండ్రెడ్ ఫీట్ రోడ్డుకు కనెక్టివిటీ రహదారులు లేక వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వెళ్లేందుకు దారులు ఉన్నప్పటికీ అవి సరిగా లేకపోవడంతో ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. అంతేకాకుండా హండ్రెడ్ ఫీట్ రోడ్డులో విద్యుత్ దీపాలు వెలగక వాకర్స్, వాహనచోదకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

రాజమహేంద్రవరం నగరంలోకి వచ్చేందుకు పిడింగొయ్యి జాతీయరహదారి నుంచి 16వ డివిజన్ వాంబే కాలనీ వరకు హండ్రెడ్ ఫీట్ రోడ్డును గత ప్రభుత్వంలో మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్ చొరవతో నిర్మాణం చేపట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలైనా హండ్రెడ్ ఫీట్ రోడ్డుకు కనెక్టివిటీలు రహదారుల నిర్మాణం చేపట్టడంలో శ్రద్ధ చూపడం లేదు. హండ్రెడ్ ఫీట్ రోడ్డు నుంచి వీఎల్ పురం సెంటర్‌కు వెళ్లేలా రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు నగరపాలక సంస్థ అధికారులు చర్యలు చేపట్టారు. కల్వర్టు నిర్మాణం చేపట్టి కొద్దిదూరం మాత్రం మట్టి రోడ్డు వేసి మిగిలిన రోడ్డులో గుట్టలుగా చెత్తను వేసి వదిలేశారు. దీని వల్ల కనీసం ద్విచక్ర వాహనాలపై వెళ్లే పరిస్థితి కూడా లేదు. కనీసం


వంద అడుగుల రోడ్డుకు కనెక్టివిటీ రహదారిలో చెత్తగుట్టలు

ఇంతకు ముందు రోడ్డు ద్విచక్ర వాహనాలపై వెళ్లేందుకు అనువుగా ఉండేవని, ఇప్పుడు చెత్త గుట్టలు వేయడం వల్ల వెళ్లే పరిస్థితి కనిపించడం లేదని పలువురు వాపోతున్నారు.


వంద అడుగుల రోడ్డులో పూర్తిస్థాయిలో వెలగని వీధి దీపాలు

గోతులమయంగా ఎస్వీ జనరల్ మార్కెట్ రోడ్డు

ఎస్వీ జనరల్ మార్కెట్‌కు వెళ్లే రోడ్డు ఉంది. ఈ రోడ్డులో ప్రతిరోజు మార్కెట్‌కు వెళ్లే లారీలు, వ్యాన్లతో పాటు వందలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రస్తుతం ఉన్న ఈ రహదారి గోతులమయంగా ఉంది. ఈ రోడ్డు నిర్మించేందుకు

కనెక్టివిటీ రోడ్లు నిర్మించాలి



హండ్రెడ్ ఫీట్ రోడ్డుకు అనుసంధానంగా నగరంలోకి వచ్చేందుకు రహదారులు లేకపోవడం వాహనచోదకులకు ఇబ్బందిగా ఉంది. గత ప్రభుత్వంలో హండ్రెడ్ ఫీట్ రోడ్డు వేయడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కనెక్టివిటీ రోడ్ల నిర్మాణం చేపట్టాలి.

– పడాల వీరరాఘవరెడ్డి, పిడింగొయ్యి

కొంతమంది స్థల యజమానులు కోర్టును ఆశ్రయించారు. దీంతో ఈ రోడ్డు నిర్మాణం ముందుకు వెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుంటే కనెక్టివిటీ రోడ్లకు మోక్షం లభిస్తుందని వాహనచోదకులు కోరుతున్నారు.

భయాందోళనతో ప్రయాణం

వంద అడుగుల రోడ్డులో సాయంత్రం, రాత్రి సమయాల్లో వాకర్స్‌తో పాటు వాహనచోదకులు ప్రయాణిస్తుంటారు. ఈ రోడ్డులో వీధి దీపాలు పూర్తిస్థాయిలో వెలగకపోవడంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారు. ఇదే రోడ్డులో ఫొటో షూట్లు జరుగుతున్నాయి. యువత బైక్ రేస్‌లు సైతం నిర్వహిస్తున్నారు. చీకట్లో ఎవరిని ఢీ కొడతారో అన్న భయాందోళన ప్రజల్లో కలుగుతోంది. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు పూర్తిస్థాయిలో వీధి దీపాలు వెలిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

పెట్రోల్ బంకులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలి


పెట్రోల్ పరిమాణం, నాణ్యతను పరిశీలిస్తున్న అధికారులు

రాజమహేంద్రవరం సిటీ: పెట్రోల్ బంకులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వినియోగదారులకు తాగునీరు, మరుగుదొడ్డి, గాలి, ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఉచితంగా అందించాలని జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు తెలిపారు. మంగళవారం నగరంలో తూర్పుగోదావరి జిల్లా తూనికలు కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ శామ్యూల్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని పలు పెట్రోలు బంకుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు పెట్రోల్, డీజిల్ ధరలు, డెన్సిటీ, కొలత పరిశీలించుకోవాలని సూచించారు. సేవలు, నాణ్యతలో లోపాలుంటే కంపెనీ సేల్స్ ఆఫీసర్, జిల్లా సివిల్ సప్లై అధికారి, లీగల్ మెట్రాలజీ అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేయాలన్నారు. మోసపోయిన వారు వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు చేసి నష్టపరిహారం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ అధికారులు, పెట్రోల్ బంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఒనువులమ్మ ఆలయ వార్షికోత్సవం


సామూహిక కుంకుపూజలు నిర్వహిస్తున్న భక్తులు

రాజమహేంద్రవరం రూరల్: తొర్రేడు గ్రామంలో ఒనువులమ్మ తల్లి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉత్సవ మూర్తికి, అమ్మవారికి భక్తులు క్షీరాభిషేకం, జలాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామంలో వేద పండితుల సమక్షంలో, మేళతాళలతో మహిళలు కలశాలతో గ్రామ పురవీధుల్లో అమ్మవారి ఉత్సవ మూర్తిని ఊరేగించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు సామూహిక కుంకుమ పూజ, అమ్మవారికి శత సహస్ర నామ పుష్పార్చన ఆలయ అర్చకులు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. మహిళా భక్తులతో ఆలయ ప్రాంగణం


ఒనువులమ్మతల్లి

కిటకిటలాడింది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భారీ అన్న సమారాధన నిర్వహించారు. తొర్రేడు గ్రామస్తులే కాకుండా వెంకటనగరం, మిర్తిపాడు, బొబ్బిల్లంక తదితర గ్రామాల నుంచి భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

నాటుసారాతో ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దు

రాజమహేంద్రవరం రూరల్: నాటుసారాకు బానిసలై ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి చింతాడ లావణ్య అన్నారు. మంగళవారం సాయంత్రం వెంకటనగరంలో నాటుసారా నిర్మూలనకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఆమె ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి లావణ్య మాట్లాడుతూ ఎక్కువ మొత్తంలో నాటు సారా తయారీ, వినియోగం కారణంగా వెంకటనగరం గ్రామాన్ని ఏ కేటగిరి కింద గుర్తించినట్లు తెలిపారు. సారా విక్రయాలు, తయారీ స్థావరాల వివరాలు గ్రామప్రజలు పోలీసులకు తెలియజేయాలని కోరారు. అసిస్టెంట్ కమిషనర్ ఎమ్ శివప్రసాద్, రాజమహేంద్ర


ప్రజలతో ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి చింతాడ లావణ్య

వరం నార్త్ ఇన్‌స్పెక్టర్ ఆర్.త్రినాథ్, సబ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, మహిళా పోలీస్, పంచాయతీ, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్తీక్ ఆచూకీ కోసం గాలింపు

కడియం: జేగురుపాడు వద్ద కాకినాడ కాలువలో గల్లంతైన గెద్దం కార్తీక్ ఆచూకీ కోసం రెండవ రోజైన మంగళవారం కాలువ వెంబడి గాలించారు. ధవళేశ్వరానికి చెందిన గజ ఈత గాళ్ల సాయంతో కార్తీక్ స్నానానికి దిగిన ప్రదేశంతో పాటు, దిగువకు గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ అతడి ఆచూకీ లభ్యం కాలేదు. కుటుంబ సభ్యులు, మిత్రులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని గాలింపులో పాల్గొన్నారు.

నగరంలో 'కోర్ట్' చిత్ర బృందం సందడి

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): రాజమండ్రిలోని స్వామి థియేటర్‌లో మంగళవారం ఫస్ట్‌షో విరామం అనంతరం ×కోర్ట్₹ సినిమా యూనిట్ సందడి చేసింది. చిత్రంలో పులికొండ లాయర్ పాత్ర పోషించిన ప్రియదర్శి, హీరో హర్ష రోషన్, హీరోయిన్లు శ్రీదేవి, రిషిక, రైటర్ కమ్ డైరెక్టర్ రామ్ జగదీష్, మ్యూజిక్ డైరెక్టర్ తదితరులు పాల్గొని ప్రేక్షకులతో మాట్లాడారు. కోర్ట్ చిత్రం మా అందరి నమ్మకాన్ని గెలిపించిందని వారన్నారు. మంచి చిత్రాలకు ఎప్పుడూ ఆదరణ ఉంటుందని మరోసారి ప్రేక్షకులు నిరూపించారన్నారు. నాని సహ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించిన ఈ సినిమా ఎంతో అద్భుతంగా తెరకెక్కిందన్నారు. పోక్సో చట్టంపై కోర్టు చిత్రం మరింత అవగాహన


ప్రేక్షకులతో మాట్లాడుతున్న నటుడు ప్రియదర్శి, పాల్గొన్న చిత్ర బృందం

కల్పించిందన్నారు. విడుదలైన మూడు రోజుల్లేనే రికార్డుస్థాయిలో రూ.25కోట్ల మేర కలెక్షన్లు రావడం చిత్ర విజయానికి నిదర్శనమన్నారు. స్వామి థియేటర్ యజమాని పులవర్తి లక్ష్మణస్వామి (ఆనిబాబు), జీబీఆర్ ఫిలింస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బంగారం చోరీలపై కేసులు నమోదు

రాజమహేంద్రవరం రూరల్: వివిధ ప్రాంతాల్లో బంగారపు వస్తువుల చోరీపై బాధితులు మంగళవారం బొమ్మూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీకాకుళంకు చెందిన ఎస్.వెంకటరమణ గత నెల 12న హుకుంపేటలో బంధువుల ఇంటికివచ్చారు. ఆయన తన బ్యాగులో చూడగా అందులోని 97 గ్రాములు బంగారపు వస్తువులు చోరీకి గురయ్యాయని పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఉమాసావిత్రి ఈ ఏడాది జనవరి 9వ తేదీ శాటిలైట్ సిటీలోని అమ్మగారింటికి వచ్చింది. ఆమె తన బ్యాగులో చూడగా అందులో ఉండాల్సిన 15 కాసుల బంగారపు వస్తువులు చోరీకి గురయ్యాయని ఫిర్యాదు చేశారు. శాంతిపురానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రాజ్‌కుమార్ తన ఇంటిలోని రెండుకాసుల బంగారపుగొలుసు చోరీకి గురైందని బొమ్మూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు బొమ్మూరు పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'సత్యసాయి' ఉద్యోగుల సమ్మె విరమణ

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): తమ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో సమ్మె విరమిస్తున్నట్లు సీతానగరం మండలం పురుషోత్తపట్నంలోని శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రకటించారు. వారి సమస్యపై కలెక్టర్ పి.ప్రశాంతి మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో చర్చలు జరిపారు. శ్రీ సత్యసాయి తాగునీటి పథకం ఉద్యోగుల సమస్యలపై నివేదిక సమర్పించామని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని చెప్పారు. నెల జీతభత్యాల చెల్లింపునకు అవసరమైన రూ.10 లక్షలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. అనంతరం స్థానిక లాలాచెరువు వద్ద ఉన్న ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా కార్యాలయం వద్ద యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కట్టమూరి వీరబాబు, ఉందుర్తి ఇస్సాక్ విలేకర్లతో మాట్లాడారు. తమతో చర్చలు జరిపేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బుధవారం అమరావతి ఆహ్వానించారని, ఈ నేపథ్యంలో సమ్మె విరమిస్తున్నామని చెప్పారు.

నయన మనోహరం కూచిపూడి నర్తనం



కూచిపూడి నృత్యం చేస్తున్న కళాకారులు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): నగరానికి చెందిన రెడ్డి ఉమా రాణి బృందం మంగళవారం ప్రదర్శించిన కూచిపూడి నాట్య ప్రదర్శనతో ఈ నెల 6న ప్రారంభమైన శ్రీత్యాగరాజ నారాయణ దాస సేవ సమితి 74వ సంగీత వార్షికోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ప్రముఖ కూచిపూడి కళాకారిణి రెడ్డి ఉమారాణి నట్టువాంగం, పర్యవేక్షించారు. సమితి కార్యవర్గ సభ్యులు సంగీత వార్షికోత్సవాలు జయప్రదం చేసినందుకు కళాభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కూచిపూడి కళాకారులను సత్కరించారు. పెద్ద సంఖ్యలో కళాభిమానులు హాజరయ్యారు.

చెక్కుల పంపిణీ

కడియం: పీఎం ఏజేఏవై చెక్కులను సంబంధిత లబ్ధిదారులకు మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో అందజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై నలుగురు లబ్ధిదారులకు రూ.8 లక్షల చెక్కులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖాధికారి శ్రీనివాస్, ఏపీయం ఏ. నాగలక్ష్మి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

ప్రకాశం నగర్ : జేఈఈ మెయిన్స్, ఎంసెట్, డీఎస్సీ పరీక్షలకు ఉచిత శిక్షణ కార్యక్రమానికి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా మంగళవారం నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు కలామ్ జూనియర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి. సూర్యకుమారి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మార్చి 21న స్థానిక పెద్ద రైల్వే స్టేషన్ వద్ద గల తమ క్యాంపస్‌లో మెరిట్ టెస్ట్ నిర్వహిస్తామని తెలిపారు. వివరాలకు 8977545883 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 363 మందికి ఉద్యోగాలు

కంబాలచెరువు: ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 363 మంది విద్యార్థినులు ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ రెహమాన్ మంగళవారం తెలిపారు. విప్రో, ఇన్ఫోసిస్, టీసీఎస్ ఐటీ, డిలైట్, యు.లెర్న్, కాగ్నిజెంట్ వంటి 14 కంపెనీలు 363 మంది విద్యార్థినులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా 491 ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఏడాదికి రూ.2.2 నుంచి రూ.9.5 లక్షల వరకు జీతాలు ఉంటాయన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థినులను విద్యా సంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు.

'రూపాయికే స్మార్ట్ ఫోన్' షార్ట్ ఫిల్మ్ ఆవిష్కరణ

రాజమహేంద్రవరం సిటీ : వైఎస్సార్ సీపీ నాయకుడు, కళాకారుడు నరవ గోపాలకృష్ణ సారథ్యంలో ఏజీకే న్యూస్ ప్రొడక్షన్-1 పేరుతో రూపాయికే స్మార్ట్ ఫోన్ పేరుతో రూపొందించిన షార్ట్ ఫిల్మ్‌ను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్ ఆవిష్కరించారు. వీఎల్‌పురం మార్గాని ఎస్టేట్స్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో రిమోట్ ద్వారా ఎల్ఈడీ స్క్రీన్‌పై రూపాయికే స్మార్ట్ ఫోన్‌షార్ట్ ఫిల్మ్‌ను విడుదల చేసారు. నరవ గోపాలకృష్ణ ప్రధాన పాత్రలో ఈ షార్ట్ ఫిల్మ్‌ను అర్జున్‌భట్టా డైరక్షన్, స్క్రీన్‌ప్లేలో రూపొందించారు. యువత వాహనాలు నడుపుతూ సెల్ ఫోన్ వాడటం వల్ల జరిగే అనర్థాలు, ఆ తరువాత వారి కుటుంబ సభ్యులు పడే ఇబ్బందులపై ఈ షార్ట్ ఫిల్మ్‌ను తయారు చేసారు. ఈ సందర్భంగా మార్గాని భరత్‌రామ్ మాట్లాడుతూ యువత సెల్‌ఫోన్స్ నడుపుతూ వాహనాలను నడపడం వల్ల


షార్ట్ ఫిల్మ్‌ను ఆవిష్కరించిన భరత్‌రామ్

చాలా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.ఈ షార్ట్ ఫిల్మ్ అందర్నీ ఆలోచింపజేస్తోందని నరవ గోపాలకృష్ణను అభినందించారు. నరవ మాట్లాడుతూ ఈ షార్ట్ ఫిల్మ్‌ను డైరక్టర్ ప్రోత్సాహంతో రూపొందించామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ లంక సత్యనారాయణ, మజ్జి అప్పారావు, బిల్డర్ చిన్నా, మార్తి లక్ష్మి, మజ్జి నూకరత్నం పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం యువతకు స్ఫూర్తి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): స్వాతంత్ర్య సమరయోధులు, యువతకు స్ఫూర్తి ప్రదాతలైన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ 94వ వర్ధంతి సభలు, సదస్సులు, కాగడాల ప్రదర్శన, కొవ్వొత్తుల ర్యాలీ తదితర కార్యక్రమాలను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్‌కుమార్ తెలిపారు. స్థానిక రాజమహేంద్రవరం ఎస్టీ పోస్ట్‌మెట్రిక్ కళాశాల హాస్టల్‌లో పీడీఎస్‌యూ జాతీయ కార్యవర్గం పిలుపులో భాగంగా కిరణ్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 23న యువతతో కలసి జిల్లాలో పలు చోట్ల సభలు, నాటికల ప్రదర్శన, ర్యాలీలు నిర్వహిస్తు


పోస్టర్లు ఆవిష్కరించిన పీడీఎస్‌యూ నాయకులు

న్నామని తెలిపారు. పీడీఎస్‌యూ ఉపాధ్యక్షుడు కె.భానుప్రసాద్, నగర కార్యదర్శి దినేష్, నాయకులు మణికంఠ సంతోష్, వంశీ, అప్పారావు రెడ్డి, సోముశేఖర్ రెడ్డి, బాలు దొర తదితరులు పాల్గొన్నారు.

అయోడైజ్డ్ ఉప్పు వినియోగించాలి

సీతానగరం: కాటవరంలో జాతీయ అయోడిన్ లోప కారక వ్యాధుల నియంత్రణ కార్యక్రమం పీహెచ్‌సీ వైద్యులు ఏవీకె చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం కాటవరం ఎంపీయూపీ స్కూల్లో సీతానగరం పీహెచ్‌సీ డాక్టర్ చైతన్య ఒకటో తరగతి నుంచి 6వ తరగతి విద్యార్థులు 90 మందికి వివిధ వైద్య పరీక్షలు చేశారు. అయోడిన్ లోపం వల్ల గాయిటర్, బుద్ధిమాంద్యం, శారీరక ఎదుగుదల లోపం వంటి లక్షణాలుంటాయని డాక్టర్ చైతన్య తెలిపారు. నలుగురు పిల్లలకు స్వల్పంగా గాయిటర్ అనుమానిత లక్షణాలున్నట్టు గుర్తించారు. ప్రతి ఒక్కరూ అయోడైజ్డ్ ఉప్పు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో వైఎస్


కాటవరం ఎంపీయూపీ స్కూల్లో విద్యార్థులను పరీక్షిస్తున్న పీహెచ్‌సీ డాక్టర్ చైతన్య

రాయుడు, హెచ్ఎమ్ టి.వెంకటలక్ష్మి, ఎమ్ఎల్‌హెచ్‌పీ ఎస్కే చాంద్ బీ, ఏఎస్ఎమ్ ఆర్ జ్యోతి, ఆశావర్కర్ టి.సంధ్యాలత పాల్గొన్నారు.

'నన్నయ' క్యాంపస్‌లోని కళాశాలల పరిశీలన


క్యాంపస్‌లోని కళాశాలలను పరిశీలించిన వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ క్యాంపస్‌లోని సైన్స్, ఇంజనీరింగ్ కళాశాలలను వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ మంగళవారం సందర్శించి, అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ప్రిన్సిపాల్స్ రూమ్‌లో ఉన్న హాజరు పట్టీలను పరిశీలించి, అధ్యాపకులంతా సమయానికి రావాలని ఆదేశించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న కోర్సుల వివరాలను ప్రిన్సిపాల్స్ ఆచార్య డి.జ్యోతిర్మయి, డాక్టర్ పి.విజయనిర్మల వీసీకి వివరించారు. భవనాల కొరత కారణంగా కొన్ని తరగతులను షిఫ్ట్ పద్ధతిలో నిర్వహించాల్సి వస్తోందన్నారు. అనంతరం అధ్యాపకులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్షించారు.

సినిమాలు



శ్యామల	:	దిల్ రుబా
సూర్యమినీ	:	కింగ్‌స్టన్, తండేల్
సూర్యప్యాలెస్	:	దిల్ రుబా
స్వామి	:	కోర్ట్
శివజ్యోతి	:	ఆఫీసర్ ఆన్ డ్యూటీ
అనుశ్రీ	:	శబ్దం
రాజా	:	అగత్యా
ఊర్వశి	:	కోర్ట్
మేనక	:	1000 వాలా, సంక్రాంతికి వస్తున్నాం
రంభ	:	మజాకా
కుమారి	:	రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్
అప్సర	:	యుగానికి ఒక్కడు మాయాబజార్
అశోక	:	చావా
నామవరం		
వీఎస్ మహల్	:	దిల్‌రుబా
ధవళేశ్వరం		
మురళీకృష్ణ	:	చావా, కోర్ట్
కడియం		
వెంకటసూర్య	:	కోర్ట్